నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
బుధవారం
09-04-2025
పేజీలు: 02

## ఐపీఎల్‌లో నేడు



గుజరాత్ vs రాజస్థాన్
అహ్మదాబాద్,
రాత్రి:7.30




VS

స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో..


# గృహరుణాలపై తగ్గనున్న వడ్డీరేట్లు..
# 25 బేసిస్ పాయింట్లు తగ్గిన రెపో రేటు

ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. రెపో రేటును 0.25 శాతం తగ్గించడంతో ప్రస్తుతం 6.25 శాతం ఉన్న రెపో రేటు ప్రస్తుతం 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డి రేట్లను రిజర్వ్ బ్యాంక్ తగ్గించిన విషయం తెలిసిందే. ఏకంగా 25 బేసిస్ పాయింట్లను కేంద్ర బ్యాంకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు వరుసగా రెండో సారి తగ్గిస్తూ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది.



## ఐపీఎల్ పాయింట్ల పట్టిక


| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 6 |
| ఆర్సీబీ | 4 | 3 | 1 | 6 |
| పంజాబ్ | 4 | 3 | 1 | 6 |
| లక్నో | 5 | 3 | 2 | 6 |
| కొల్‌కత్తా | 5 | 2 | 3 | 4 |
| రాజస్తాన్ | 4 | 2 | 2 | 4 |
| ముంబై | 5 | 1 | 4 | 2 |
| చెన్నై | 5 | 1 | 4 | 2 |
| సన్‌రైజర్స్ | 5 | 1 | 4 | 2 |



ఆరెంజ్ క్యాప్
288
ఐపీఎల్ అత్యధిక రన్స్



పర్పుల్ క్యాప్
11
ఐపీఎల్ అత్యధిక వికెట్స్



# మొయినాబాద్‌లో ముజ్రా పార్టీ..
### 14 మందిని యువకులను అరెస్టు చేసిన పోలీసులు

మొయినాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ముజ్రా పార్టీ పోలీసులు భగ్నం చేశారు. పక్కా సమాచారం మేరకు బుధవారం తెల్లవారు జమున సైబరాబాద్ స్పెషల్ ఆపరేట్ టీమ్ ఏడుగురు మహిళలను అదుపులోకి తీసుకొని.. 14 మంది యువకులను అరెస్టు చేసింది. పార్టీ జరిగిన స్థలంలో 70 గ్రాముల గంజాయి. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముజ్రా పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసులు దాడులు జరిపారు. ఏతబర్‌పల్లి శివారులోని హోలీడే ఫామ్‌హౌస్‌లో బర్త్ డే వేడుకల పేరుతో ముజ్రా పార్టీ నిర్వహించారు. నిర్వాహకులు పార్టీ కోసం ముంబయి నుంచి యువతులను మొయినాబాద్‌కు తీసుకువచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. ఇందులో మహారాష్ట్ర, బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన యువతులు ఉన్నట్లు సమాచారం. దాడులో ఏడుగురు యువతులు, 14 మంది యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సదరు యువతులను మహిళలను రెస్క్యూమ్‌కు తరలించగా.. యువకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..
# మార్గదర్శకాలు విడుదల

రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం, ఆహార భద్రతను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నూతన రేషన్ కార్డుల కోసం 2025 సంవత్సరానికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. మెహదీపట్నం సర్కిల్ పౌరసరఫరాల అధికారిణి బుష్రా సుల్తానా ఈ నూతన మార్గదర్శకాలను తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ కార్డు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ కొత్త మార్గదర్శకాలు దరఖాస్తు ప్రక్రియను మరింత సులభతరం చేయడంతో పాటు.. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన అవసరాన్ని తగ్గిస్తాయి. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయాలనుకునే వారుమీ సేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం నామమాత్రపు రుసుము రూ. 45 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు. దరఖాస్తుదారులు తమకు అవసరమైన అన్ని ధ్రువపత్రాలను మీ సేవ కేంద్రాల్లోనే సమర్పించాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం.. పౌరసరఫరాల శాఖ అధికారులు స్వయంగా దరఖాస్తుదారుల ఇంటికి వచ్చి పరిశీలన నిర్వహిస్తారు. ఈ పరిశీలనలో కుటుంబ సభ్యుల వివరాలు, వారు సమర్పించిన పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో నిర్ధారిస్తారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి



ప్రస్తుతం ఎటువంటి చివరి తేదీని ప్రకటించినప్పటికీ.. అర్హులైన వారు ఆలస్యం చేయకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.దరఖాస్తు ప్రక్రియను దశలవారీగా వివరిస్తూ.. కొన్ని ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. దరఖాస్తు సమయంలో కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి. అలాగే.. ఇతర గుర్తింపు పత్రాలుగా విద్యుత్ బిల్లు, నీటి బిల్లు లేదా గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా జతచేయాల్సి ఉంటుంది. వివాహం తర్వాత కుటుంబ సభ్యుడిని రేషన్ కార్డు నుండి తొలగించాలనుకుంటే.. అందుకు సంబంధించిన వివాహ ధ్రువీకరణ పత్రాన్ని స్వయంగా రాసిన ఒక అభ్యర్థన పత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది. రేషన్ కార్డులో పేరు చేర్చడం లేదా ఇప్పటికే ఉన్న పేరులో ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దడం వంటి ప్రక్రియలను మీ సేవ పోర్టల్ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి.మెహదీపట్నంలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొత్త దరఖాస్తులను స్వీకరిస్తారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని.. తమ సిబ్బంది 24 గంటలు పనిచేస్తున్నారని.. కేవలం సరైన పత్రాలను సమర్పిస్తే మిగతా ప్రక్రియను వారే చూసుకుంటారని బుష్రా సుల్తానా ప్రజలకు సందేశం ఇచ్చారు.


# హాట్ హాట్‌గా రష్మిక

రష్మిక మందన్న విషయానికొస్తే.. అసలు సిసలు ప్యాన్ ఇండియా హీరోయిన్ గా తెలుగు నుంచి తమిళం వయా హిందీ అన్ని భాషల్లో సత్తా చూపెడుతోంది.త్వరలో 'పుష్ప 2' సహా పలు ప్యాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్స్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.రష్మిక మందన్న మన దేశంలో అసలు సిసలు ప్యాన్ ఇండియా హీరోయిన్‌గా సత్తా చూపెడుతోంది. లాస్ట్ ఇయర్ 'యానిమల్' మూవీతో ఈమె క్రేజ్ అమాంతం పెరిగింది. తాజాగా సల్మాన్ ఖాన్, మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సికిందర్ మూవీలో హీరోయిన్ గా నటించింది.ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. రష్మిక ఇంట సౌత్ సినీ ఇండస్ట్రీలో విజయాలు అందుకుంటూనే బాలీవుడ్‌లో రచ్చ చేస్తోంది. ఈమె వివిధ భాషల్లో నటించిన అన్ని చిత్రాలు బ్లాక్ బస్టర్స్ అందుకోవడం విశేషం. ఈ రేంజ్‌లో అన్ని భాషల్లో హీరోయిన్‌గా ఈ మధ్య కాలంలో రష్మిక మినహా ఎవరు లేరు.లాస్ట్ ఇయర్ మొదట్లో 'మిషన్ మజ్ను', యేడాది చివర్లో 'యానిమిల్' మూవీస్‌తో ప్యాన్ భారత్ లెవల్లో సత్తా చాటింది.



# నైట్‌క్లబ్ పైకప్పు కూలి 79 మంది మృతి,
# 160 మందికి గాయాలు

డొమినికన్ రిపబ్లిక్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. ఓ నైట్‌క్లబ్‌లో కన్సర్ట్ జరుగుతున్న సమయంలో.. పైకప్పు కూలింది. రూఫ్ కూలిన ఘటనలో 79 మంది మృతిచెందగా, మరో 160 మంది గాయపడ్డారు. డొమినికన్ రాజధాని శాంటో డొమింగోలో ఈ దుర్ఘటన జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాలిస్తున్నారు. వన్ స్టోర్ జెట్ సెట్ నైట్‌క్లబ్‌లో ఈ ప్రమాదం జరిగింది. రూఫ్ కూలిన 12 గంటల తర్వాత కూడా శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నది. కాంక్రీట్ కింద చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది తొలగిస్తున్నది. బాధితుల్లో ప్రముఖులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మోంటోక్రిస్టీ ప్రావిన్సు గవర్నర్ నెల్సీ క్రజ్, బేస్‌బాల్ స్టార్ నీల్సన్ క్రజ్ సోదరి కూడా ఆ రూఫ్ ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. చట్టసభ ప్రతినిధి బ్రే వర్గాస్ ఆ ప్రమాదంలో గాయపడ్డాడు. కన్సర్ట్ నిర్వహిస్తున్న సింగ్ రూబీ పిరేజ్ ఆచూకీ ఇంకా చిక్కలేదు. పిరేజ్ రక్షించినట్లు బంధువులు చెబుతున్నా.. అతని ఆచూకీ లేదని అధికారులు వెల్లడించారు. సంగీత కచేరి ప్రారంభమైన గంట తర్వాత పైకప్పు కూలినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఈ దుర్ఘటనలో కన్సర్ట్ గ్రూపుకు చెందిన సాక్సోఫోనిస్టు మృతిచెందాడు. జెట్ సెట్ నైట్‌క్లబ్ కూలి పోవడానికి కారణం ఇంకా తెలియరాలేదు. బహుశా భూకంపం వచ్చిందో ఏమో అని కొందరు ఆ ప్రమాద సమయంలో భావించారు. అయితే అధికారులకు సహకరిస్తున్నట్లు క్లబ్ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. ఆ క్లబ్ ఓనర్ ఆంటోనియో స్పాలియట్ ప్రస్తుతం దేశంలో లేరని తెలిసింది.



# చైనాలో ఘోర అగ్నిప్రమాదం..
# 20 మంది సజీవ దహనం

చైనాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ నర్సింగ్ హోమ్‌లో మంటలు చెలరేగి 20 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటన హెబీ ప్రావిన్స్‌లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది.చైనా మీడియా నివేదికల ప్రకారం.. రాజధాని బీజింగ్‌కు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంగ్డే నగరంలోని లాంగ్‌హువా కౌంటీలో గల ఓ నర్సింగ్ హోమ్‌లో మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటల ధాటికి అందులోని వారు సజీవదహనమయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయానికి 20 మందిమృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. సుమారు 15 మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.



సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




# లెనిన్‌గా అఖిల్ ఊరమాస్ ఎంట్రీ!

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నుంచి నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆయన నటించిన లాస్ట్ మూవీ 'ఏజెంట్' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యి డిజాస్టర్గా నిలిచింది. దీంతో కొంత గ్యాప్ ఇచ్చిన అఖిల్, ఈసారి సాలిడ్ ప్రిపరేషన్తో వస్తున్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రంలో అఖిల్ హీరోగా నటిస్తున్నాడు. నేడు(ఏప్రిల్ 8) అఖిల్ బర్త్ డే సందర్భంగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ను మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'లెనిన్' అనే పవర్ఫుల్ టైటిల్ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోలో అఖిల్ రఫ్ లుక్తో ఊరమాస్ ఎంట్రీ ఇస్తున్నాడు. రాయలసీమ నేపథ్యంలో సాగే ప్రేమ కథకు యాక్షన్ జోడించి 'లెనిన్' మూవీగా రూపొందిస్తున్నారు. ఇక ఈ గ్లింప్స్లో అఖిల్ చెబుతున్న పవర్ఫుల్ డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్గా నటిస్తోంది. రూరల్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు.

# శ్రీలీల హాట్ షో

తెలుగులో స్టార్ హీరోయిన్ ఎవరంటే అందరు ఠక్కున శ్రీలీల పేరునే చెబుతారు. సంవత్సర కాలంలో ఆమె నటించిన సినిమాలే దీనికి కారణం. గతేడాది ఆమె నటించిన సినిమాలు గ్యాప్ లేకుండా బాక్సాఫీస్పై దాడి చేశాయి. సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో పెళ్లి సందD సినిమాతో శ్రీలీల హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చింది. శ్రీకాంత్ తనయుడు రోషన్ ఈ సినిమాలో హీరోగా పరిచయం అయ్యాడు.పెళ్లి సందd సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా తరువాత శ్రీలీల హీరో రవితేజతో జోడీగా ధమాకా సినిమాలో నటించింది. ఈ సినిమా 100 కోట్లు కలెక్ట్ చేయడంతో.. దర్శక-నిర్మాతలందరూ శ్రీలీల వెంట పడ్డారు. శ్రీలీల ఉంటే సినిమా హిట్ అనే అంతలా దర్శక-నిర్మాతలు ఫిక్స్ అయిపోయారంటే ఆమె క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.






# ఆసక్తి రేపుతున్న వర్జిన్ బాయ్స్

ఈ వేసవి కానుకగా ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రమే 'వర్జిన్ బాయ్స్'. ఇపుడు ఈ సినిమా రిలీజ్కు సిద్ధమైంది. గీతానంద్‌మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించేకథాంశంతోహాట్ టాపిక్గా మారింది.స్మరణ్‌సాయి,మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్నశైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది.

# కాఫిర్ రివ్యూ

రీసెంట్ గా ఓటిటిలో ఆడియెన్స్ ని అలరించేందుకు వచ్చిన లేటెస్ట్ చిత్రాల్లో మొదట వెబ్ సిరీస్ తర్వాత దానిని సినిమాగా మార్చిన చిత్రం 'కాఫిర్' కూడా ఒకటి. జీ5లో పాన్ ఇండియా భాషల్లో అందుబాటులో ఉన్న ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం రండి. ఈ చిత్రం 1998 నుంచి 2005 మధ్య జరిగిన కొన్ని యదార్ధ సంఘటనలు ఆధారంగా తెరకెక్కించబడింది. ఆ సమయంలో పాకిస్తాన్ కి చెందిన ఓ యువతి కైనాజ్ అక్తర్ (దియా మీర్జా) తన వైవాహిక జీవితంలో వచ్చిన కలత రీత్యా ఆత్మ హత్య చేసుకోవాలి అనుకుంటుంది. ఆ ప్రయత్నంలో భారత్ సరిహద్దు ప్రాంతంలో కొందరు ఉగ్రవాదులని భారత సైన్యం మట్టుబెడతారు. ఈ సమయంలోనే ఈమె నదీ ప్రవాహంలో కొట్టుకొస్తుంది. దీనితో ఆమెని కూడా ఉగ్రవాది అనుకొని భారత సైన్యం జైల్లో పెడతారు. ఇంకోపక్క రిపోర్టర్ అయ్యిన వేదాంత్ రాథోడ్ (మోహిత్ రైనా) ఈమె కోసం తెలుసుకొని ఆమెపై స్పెషల్ స్టోరీ కవర్ చేయాలి అనుకుంటాడు. ఈ నేపథ్యంలో ఆమె కోసం తాను ఏం తెలుసుకున్నాడు? చెయ్యని తప్పుకి అన్నేళ్లు జైల్లో ఉన్న ఆమె మళ్ళీ తన మాతృ భూమికి చేరుకుంటుందా లేదా? చేరుకునే సమయంలోనే ఆమెకి చట్టబద్ధంగా ఎదురైన సవాళ్లు ఏంటి? వేదాంత్ కి కైనాజ్ కి ఉన్న చిన్న కనెక్షన్ ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాలి. ఈ సినిమా ఇది వరకే ఒక హిట్ వెబ్ సిరీస్ అయినప్పటికీ దీనిని సినిమాగా మళ్ళీ ఎడిట్ చేసి పలు భాషల్లో అందించడం అనేది మంచి విషయం అని చెప్పవచ్చు. చాలా నిజ జీవిత సంఘటనలు చాలా మందికి తెలియవు అలాంటివి తెలుసుకున్నప్పుడు ఒకింత ఆడియెన్స్ కి కూడా ఒక రకమైన కుతూహలం ఏర్పడుతుంది. అదే ఈ సినిమా చూసినపుడు కూడా ఆడియెన్స్ కి అనిపించవచ్చు. ఇటీవల వచ్చిన తండేల్ లో చూసుకున్నా కూడా పొరపాటున భారత సముద్ర జలాలు నుంచి పాకిస్తాన్ సముద్ర జలాలు లోకి వెళ్లి జైలు శిక్ష అనుభవించినవారి కోసం




చాలా మంది తెలుసుకున్నారు. ఇలానే పాకిస్తాన్ నుంచి కూడా ఎంతోమంది అమాయకులు మన దగ్గరా ఎన్నో ఏళ్ళు జైల్లో మగ్గినవారు కూడా లేకపోలేరు. అలాంటి ఓ అమ్మాయి కథనే సినిమాగా మలచడం బాగుంది. మంచి ఎమోషన్స్ లోనే కాకుండా ఇంట్రెస్టింగ్ ట్విస్ట్ లు టర్నింగ్ లతో కూడా ఈ సినిమా ఎంగేజింగ్ గా సాగుతుంది. వెబ్ సిరీస్ ని సినిమాగా మలచడం మూలాన సగానికి చేరుకునేసరికి సినిమా అయిపోయింది అనిపిస్తుంది కానీ అక్కడ నుంచి కూడా మరో పాయింట్ తో కొనసాగడం అనేది ఆడియెన్స్ ని ఎంగేజ్ చేస్తుంది. ఇక వీటితో పాటుగా ఇద్దరు మెయిన్ లీడ్ నటీనటులు మోహిత్ రైనా, దియా మీర్జాలు సాలిడ్ పెర్ఫామెన్స్ లు అందించారు. ఇది వరకు మోహిత్ ఇలాంటి నిజ జీవిత సంఘటనల సిరీస్ లో నటించారు. ఈ కాఫిర్ తన నుంచి మరో మంచి అటెంప్ట్ అని చెప్పవచ్చు. అలాగే దియా మీర్జా కూడా తన పాత్ర చాలా బాగా చేశారు. ఆమె పాత్రలోని అమాయకత్వం, ఇతర ఎమోషన్స్ ని ఆమె బాగా పండించడం జరిగింది. అలాగే వీరిద్దరి చుట్టూ తిరిగే కోర్ట్ డ్రామా సహా పలు ఎమోషనల్ సన్నివేశాలు, అలాగే మోహిత్, దిశిత జైన్ నడుమ కొన్ని సన్నివేశాలు క్యూట్ గా హత్తుకునేలా ఉంటాయి. ఇక వీరితో పాటుగా ఇతర నటీనటులు అంతా మంచి నటన కనబరిచారు.

# పంజాబ్ కింగ్స్ విజయం

## వరుసగా 4వ మ్యాచ్‌లో ఓడిన చెన్నై

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. పంజాబ్ కింగ్స్ పై 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఇది మూడో విజయం. దీంతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలోకి దూసుకొచ్చింది. వరుసగా నాలుగో ఓటమితో చెన్నై జట్టు 9వ స్థానానికి పడిపోయింది.మంగళవారం ముల్లన్‌పూర్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో 220 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు మాత్రమే చేయగలిగింది. డెవాన్ కాన్వే 49 బంతుల్లో 69 పరుగులు చేసిన తర్వాత రిటైర్డ్ అవుట్ అయ్యాడు. ఎంఎస్ ధోని 12 బంతుల్లో 27 పరుగులు చేశాడు. లాకీ ఫెర్గూసన్ 2 వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. పంజాబ్ తరపున ప్రియాంష్ ఆర్య 42 బంతుల్లో 103 పరుగులు చేశాడు. అతను 39 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ప్రియాంష్ కాకుండా, శశాంక్ సింగ్ 52 పరుగులతో, మార్కో జాన్సెన్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఖలీల్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్ తలా 2 వికెట్లు పడగొట్టారు.

**ప్రియాన్ష్, శశాంక్ మెరుపులతో..**

సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(103) విధ్వంసక సెంచరీ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ 39 బంతుల్లోనే శతకంతో గర్జించాడీ హిట్టర్. క్రీజులో ఉన్నంత సేపు ఫోర్లు, సిక్సర్లతో సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడీ యంగ్‌స్టర్. పవర్ ప్లేలోపే 3 కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను ఆదుకున్న ప్రియాన్ష్.. 19 బంతుల్లోనే ఐపీఎల్‌లో తొలి అర్ధ శతకం బాదాడు.ఆ తర్వాత శశాంక్ సింగ్(54 నాటౌట్) జతగా కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మరో 20 బంతుల్లోనే సెంచరీకి చేరువైన ప్రియాన్ష్ ఈ మెగా టోర్నీలో అత్యంత వేగవంతమైన వంద బాదిన నాలుగో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఇక డెత్ ఓవర్లలో మార్కో యాన్సెస్(34 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో పంజాబ్ స్కోర్ 19 ఓవర్‌కే రెండొందలు దాటింది. పథిరన వేసిన ఆఖరి ఓవర్లో శశాంక్ ఒక సిక్సర్ బాదగా.. చివరి బంతికి 3 రన్స్ తీశారు. దాంతో పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ కొట్టింది.





# ఉత్కంఠ పోరులో లక్నోదే విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో మరో భారీ స్కోరింగ్ మ్యాచ్. ఓపెనర షాన్ మార్ష్(81) విధ్వంసానికి నికోలస్ పూరన్(87 నాటౌట్) ధనాధన్ ఇన్నింగ్స్ తోడవ్వడంతో కొండంత స్కోర్ కొట్టిన లక్నో సూపర్ జెయింట్స్‌నే విజయం వరించింది. ఈడెన్ గార్డెన్స్‌లో ఆద్యంత ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో లక్నో 4 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై జయభేరి మోగించింది.239 పరుగుల ఛేదనలో కెప్టెన్ అజింక్యా రహానే(61), వెంకటేశ్ అయ్యర్(45)ల జోరుతో 1633తో పటిష్ట స్థితిలో నిలిచింది కోల్‌కతా. అయితే.. శార్దూల్ ఠాకూర్(252), అవేశ్ ఖాన్‌ల విజృంభణతో వరుసగా వికెట్లు కోల్పోయింది. రింకూ సింగ్(38 నాటౌట్) మెరుపులతో గెలుపు వాకిట నిలిచిన డిఫెండింగ్ ఛాంపియన్ 234కే పరిమితమైంది. రవి బిష్ణోయ్ వేసిన 20వ ఓవర్లో రింకూ 2 ఫోర్లు, ఒక సిక్సర్ బాదినా జట్టును గెలిపించలేకపోయాడు. సొంత గడ్డపై వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది కోల్‌కతా.

**దంచేసిన రహానే, వెంకటేశ్**

సొంత మైదానంలో భారీ ఛేదనకు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ చివరిదాకా పోరాడింది. ఓపెనర్లు క్వింటన్ డికాక్(15) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా కెప్టెన్ అజింక్యా రహానే(61)తో కలిసి సునీల్ నరైన్(30) బౌండరీలతో చెలరేగాడు. రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించాడు. ప్రమాదకరంగా మారిన ఈ డాషింగ్ ఓపెనర్‌ను మిస్టరీ స్పిన్నర్ దిగ్వేశ్ రథీ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వెంకటేశ్ అయ్యర్(45), రహానే ధాటిగా ఆడడంతో 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది ఆతిథ్య ట్టు. విజయానికి చేరువైన దశలో శార్దూల్ ఠాకూర్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 5 వైడ్స్ వేసిన అతడు ఆఖరి బంతికి రహేనేను ఔట్ చేసి కోల్‌కతాకు షాకిచ్చాడు.

రహానే ఔటయ్యే సరికి కోల్‌కతా విజయానికి 77 పరుగుల అవసర కాగా.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందొచ్చిన రమన్‌దీప్ సింగ్(1)ను రవి బిష్ణోయ్ డగౌట్‌కు పంపాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్క్రిష్ రఘువంశీ(5) ఒక బౌండరీ బాది ఉసూరుమనిపించాడు. ఆ తర్వాత.. కాసేపటికే వెంకటేశ్ అయ్యర్(45) ఔటయ్యాడు. శార్దూల్ బౌలింగ్‌లో ఆండ్రూ రస్సెల్(7) పెద్ద షాట్ ఆడే క్రమంలో మర్క్రమ్ చేతికి చిక్కాడు. దాంతో, 185కే కోల్‌కతా 7 వికెట్లు పడ్డాయి. ప్రధాన ఆటగాళ్లంతా పెవిలియన్ చేరడంతో గెలుపు భారం రింకూ సింగ్(38 నాటౌట్)పై పడింది... హర్షిత్ రానా (10 నాటౌట్).. దిగ్వేశ్ రథీ ఓవర్లో రంకూ ఒక బౌండరీ సంధించగా కోల్‌కతా స్కోర్ 200లకు చేరింది. అవేశ్ ఖాన్ వేసిన19వ ఓవర్లో లెగ్ సైడ్ బంతిని స్టాండ్స్‌లోకి పంపిన రింకూ.. ఇంకో రెండు ఫోర్లు కొట్టాడు. ఆఖరి ఓవర్లో 24 పరుగులు అవసరం కాగా.. హర్సిత్ తొలి బంతికి బౌండరీ సాధించాడు. నాలుగు, ఐదు బంతుల్ని రింకూ బౌండరీకి తరలించి.. ఆఖరి బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, 4 పరుగుల తేడాతో కోల్‌కతా ఓటమి పాలైంది.

